REGD. NO. M. 3152 0-2-0 1-10-53 గురువారం

ఆంధ్రరాష్ట్రావతరణ ప్రత్యేక సంచిక

# ఆంధ్రపత్రిక

## ఆంధ్రరాష్ట్ర ప్రజాప్రభుత్వ ప్రథమ అధిపతి



శ్రీ టంగుటూరు ప్రకాశంపంతులు

ఆంధ్రరాష్ట్రావతరణ ఫలములు

# మంత్రివర్గం దీర్ఘకాలము నిలువదని సూచన

1953-10-1 వ తేది విజయ భాద్రపద బహుళ నవమీ గురువారం - ఉదయం 7 గంటలకు, కన్యాలగ్నమందు రవి హోర బుధ ద్రేక్కాణము, సూర్యనవాంశము, చంద్ర ద్వాదశాంశము, కుజ త్రింశాంశములయందు రాష్ట్రోదయమగును.

| | | | |
|---|---|---|---|
| | | | చ గు |
| | లగ్న కుండలి | | కే |
| రా | | | శు కు |
| | | శ బు | ర ల |

విజయసంవత్సరఫలం:- అధిక వర్షముల వలన అల్పసస్యములు, అకాల వర్షములు సంభవించినను రాష్ట్రీయ వైకల్యము నొందక క్షితి పరిరక్షణయందు జాగరూకత నొందును. అగ్ర ధాన్యములు ఫలించుచుండును. రాష్ట్రపతి కార్యములవలంబించి పృథివీపాలనమున విజయము గాంచును.

భాద్రపద మాసఫలం:- జనులకు భోగ భాగ్యము లుండును. ఔదార్యముచే ప్రజలు రాణించుదురు. శ్రీమంతులకు కొన్ని చిక్కులేర్పడుచుండును.

పునర్వసు నక్షత్రఫలం:- ప్రజోపయోగకర వస్తూత్పత్తి కర్మాగారములుండుటంచేసి రాష్ట్రము స్వయంపోషకమై యుండును.

గురువారఫలం:- మంత్రివర్గము మంత్రాంగ నైపుణ్యము గలదైనను, దీర్ఘ కాలము నిలువదు. దేశము సుభిక్షముగనుండును.

నవమీ తిథిఫలం:- రిక్తతిథి (శూన్యాకారత్వము) దేశమున ప్రతిపదార్థమునకును నిలుకడ యుండదు.

కన్యాలగ్న ఫలం:- లగ్నమున రవియుండుటవలన మంత్రివర్గ పాలనముకంటే రాష్ట్రపతి పాలనకే అవకాశములున్నవి. ద్వితీయ భాగ్యాధిపతియగు శుక్రుడు వ్యయమందు శత్రుస్థానగతుండై యుండుటవలన, దేవతాభక్తి, దయాధర్మ బుద్ధులు లోపించి ప్రజలు నీతిబాహ్యులై, రాజ్యనిర్బంధములకు లోనై కష్టింతురు. ధనభావమున శనిబుధులును, కర్మస్థానమున గురుచంద్రులు శత్రుక్షేత్రగతులైయుండుట మంత్రివర్గము అంతఃకలహమునకు గురియగుచుండును. తృతీయాధిపతియు భూకారకుడు నగు కుజుడు వ్యయమందుండుటవలన ఖనిజ సంపదలు క్రొత్తగాభివృద్ధినొందును. చతుర్థాధిపతి గురువు చంద్రసమేతుడై రాజ్యమందుండుట విద్యావైద్య రాజ్యతంత్రాదులభివృద్ధి నొందును పంచమాధిపతి ద్వితీయమందుటవలన కర్మాగారములు క్రమాభివృద్ధి నొందుటయేగాక ఆర్థికపుష్టి యేర్పడును. సప్తమాధిపతి రాజ్యమందుండుటవలన వ్యాపారాభివృద్ధి, రాజకీయములందు సాహసము, స్వార్థాభిలాష హెచ్చుగా నుండును. అష్టమాధిపతియగు కుజుడు వ్యయమందుండుటవలన జీవనోపాయమున చిక్కులు, తొందరపాటుతో పాప సంకల్పములు హెచ్చుగ నుండును. లాభాధిపతి బుధుడు ద్వితీయమందుండుటచేతను, రాజ్యమున గురు చంద్రులుండుటచేతను, మానవమర్యాదలకు, వ్యాపార గౌరవమునకు ఆజ్ఞాపాలనమునకు లోటుకలుగును. లాభాధిపతి రాజ్యమునకుండుటవలన, లాభమందు కేతువుండుటవలన, ధనధాన్య సంపదలును, పారిశ్రామిక విద్యుచ్ఛక్త్యభివృద్ధియు చక్కగ జరుగును. ద్వాదశమున కుజశుక్రులుండుటవలన ప్రజలకు నష్టకష్టములు కలుగుచుండును. చతుర్థాధిపతి గురువు రాజ్యమందుండుటవలన విశాలాంధ్రావతరణము 1957 లోగా ఏర్పడుటకవకాశమున్నది.

వృషభరాశిగతుడైయుండిన గురువు అతిచారముచే రాజ్యభావము జొచ్చినను రాబోవు మాఘమాసమున మరల వక్రించి వృషభమును బొందునుగావున యిప్పుడేర్పడబోవు మంత్రివర్గము సుస్థిరమని చెప్ప వలనుపడదు.

సర్వజనాభ్యుదయకాంక్షి

యస్. వి. యస్. శాస్త్రి (నెల్లూరు)


## ప్రింటింగు

* * *

అన్నిరకాల అచ్చుపనులు అందంగా, ఆకర్షణీయంగా, సకాలంలో, సరసమైన రేట్లకు చేసి యివ్వగలం.

జమీన్‌రైతుప్రెస్

తిప్పరాజువారివీధి — నెల్లూరు.



## ఆంధ్రావనికి జై

* * * *

ఎన్నాళ్లనుండో వుండిన మన కోరిక నేటికిఫలించింది. నేడుగదా మనకుహాయి!

## లక్ష్మీ స్టోర్సు

నెల్లూరు



# కర్నూలులోలేని సౌకర్యం నెల్లూరులో!

* * * *

ఆంధ్ర దేశ రాజధానిగా నిర్ణయింపబడి, సకల సౌకర్యాలు కలుగజేయబడుతున్న కర్నూలులో లేని సౌకర్యం మనకుంది

ఆరోగ్యానికి మించిన మహాభాగ్యం లేదు. ఆ ఆరోగ్యానికి శుచి, రుచి, శుభ్రత, బలం కలిగించే ఫలహారాలు అవసరం. అవి కలిగించడమే మా ఆశయం.

## అద్దాలమహల్ శోభ - ఏర్‌కండిషన్డ్‌హాయి!

* * *

మమ్మభిమానిస్తున్న వారందరికి రాష్ట్రావతరణ శుభఘడియల్లో మా ప్రత్యేకాభివందనాల నందజేస్తున్నాం.

ఆంధ్రప్రదేశ్ జిందాబాద్!

## సుందర భవన్

ట్రంకురోడ్డు :: :: నెల్లూరు

# జమీన్ రైతు

1—10—1953 :: బేస్తవారం శ్రీ విజయ భాద్రపద బహుళ నవమి

| సంపుట 25 | మేనేజింగ్ఎడిటర్: నెల్లూరు వెంకట్రామానాయుడు<br>సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి | సంచిక 40 |
|---|---|---|


# పర్వదినం

అక్టోబరు 1 తేది ఆంధ్రులకు పర్వదినం. రాజాజీ మడి వి నట్లు, భారతీయులందరికి స్వాతంత్రదినం ఎంతటి పవిత్రమైందో, తెలుగువారికి రాష్ట్రావతరణ జరుగుతున్న నేడు అంతటి పర్వదినం!

నలభై సంవత్సరాలుగా ఆంధ్రులు విరంతరం సాగించిన ఆందోళన, త్యాగములు, ఆత్మార్పణల ఫలితమే నేడు అవతరిస్తున్న రాష్ట్రం! స్వరాష్ట్రంకొరకు తమ జీవితాలు నంకితంజేసి, రాష్ట్రసిద్ధి జరుగకముందే దివంగతులైన మహానాయకులు కాశీనాధుని నాగేశ్వరరావు పంతులు, కొండా వెంకటప్పయ్య, కోపల్లి హనుమంతరావు, ముట్నూరు కృష్ణరావు ప్రభృతులకు యీశుభసమయంలో జోహారు లర్పిస్తున్నాము. ప్రత్యేకంగా రాష్ట్రం యీనాడు అవతరించుటకు ఆత్మత్యాగం చేసిన మహనీయుడు శ్రీ పొట్టి శ్రీరాములుగారికి అంజలిఘటిస్తున్నాము.

నవ్యాంధ్రనిర్మాత, సాంఘికప్రవక్త శ్రీ కందుకూరి వీరేశలింగంగారిని ప్రతి ఒక్క ఆంధ్రుడు యీ సమయంలో సంస్మరిస్తాడు. సాంఘిక, రాజకీయ, సాహిత్య, లలితకళా రంగాలలో ఆంధ్రుల విశిష్టతను నిల్పిన మహామహులకు ప్రతి తెలుగువాడు జేజేలు పలుకుతాడు.

ఆంధ్రులకు గర్వించదగిన మహోజ్వల చరిత్ర వుంది. విజయనగర సామ్రాజ్యవైభవాలు, తెలుగుచక్రవర్తుల పౌరుషాలు, స్వదేశాల లోనేగాక ఖండఖండాంతరాలలో ఆంధ్రుల కీర్తిని నిలబెట్టిన రాజుల మహోన్నతగాధలే గాదు; ఇటీవల వంగదేశంతర్వాత, అన్ని రంగాలలో నూతనోత్తేజం వెల్లివిరిసి, ఆ పుత్సాహాతిశయాలు భారత స్వాతంత్రోద్యమానికి ఎనలేని బలాన్ని చేకూర్చినకీర్తి, మనత గూడా ఆంధ్రదేశానికి, తెలుగువారికి దక్కగలదు.

స్వరాష్ట్ర సాధనకంటే, స్వరాజ్యలబ్దే ప్రధానమనిఎంచి, ఆ పోరాటమహాగ్ని గుండంలో ముందు వెనుకలు చూడకుండాదూకి, అగ్రగామిగా నిలిచింది ఆంధ్రజాతి. స్వాతంత్ర్య సాధనే ప్రధానమని తలచకుంటే, ఒరిస్సా, సింధూరాష్ట్రంవలె, ఆంధ్రరాష్ట్రమూ 1936 లోనే అవతరించివుండేది.

భాషాప్రయుక్త రాష్ట్రవిభజనకు ఆంధ్రప్రజ ఏకాకిగా పోరాడింది. విజయం పొందింది. కాని దాన్ని సుస్థిరపరచుకొని, ఆశయాలను నెరవేర్చగలిగినపుడే ఆ విజయం సార్థకంకాగలదు.

ఆంధ్రదేశంలో త్యాగాలకు వెనుదీసేవారుగాని, సేవకు వెనుకంజవేసేవారుగానిలేరు. ప్రతిభావంతులకు, పండితులకు, కవులకు, నాయకులకు ఆంధ్రదేశంలో లోటులేదు. కాని మనకున్న లోపమంతా, అనైక్యత గాంధీజీగూడా ఒక సందర్భంలో ఆంధ్రదేశంలో ప్రతి ఒక్కరూ ఒక్కొక నాయకుడుగా భావిస్తారు అని వ్యాఖ్యానించారు. అది యదార్థంకావచ్చు. అలాంటి ఆత్మవిశ్వాస మొంతదం అభ్యుదయ సూచకమే. కాని అది అనైక్యతకు దారితీసి, రాష్ట్రాన్ని ప్రజలను అధోగతిపాలుగావించడం ఎవ్వరూ అభిలషించ దగిందిగాదు, సహించదగిందీగాదు. రాష్ట్రక్షేమం దృష్ట్యా సమైక్యంగా, ఏకోన్ముఖంగా అందరూ నడవడం అత్యంత అవసరం.

రాష్ట్రం అవతరిస్తున్న యీ శుభసమయంలోనైనా, రాష్ట్రసాధనకు కృషిచేసిన నాయకులు, రాష్ట్ర సుస్థిరతకు, రాష్ట్ర అభ్యుదయసాధనకు, కంకణబద్ధులు కావాలని కోరుతున్నాము. మనరాష్ట్ర విజయం పైననే తక్కిన భాషా రాష్ట్రాల భవిష్యత్తు ఆధారపడి వుందనే విషయాన్నిగూడా మననాయకులు విస్మరించక విభేదాలు మాని రాష్ట్ర సుస్థిరతకు దోహదపడవలసిందిగా కోరుతున్నాము.

స్వరాష్ట్రం రూపొందుతున్న యీ ఆనంద సమయంలో, రాష్ట్రసిద్ధికి కలలుగన్న, మహోన్నత త్యాగాలుచేసిన, ఆత్మార్పణ గావించిన మహాత్ములకు నమోవాకము లర్పిస్తూ, ఆంధ్రరాష్ట్రం సశ్యశ్యామలంగా సంపత్సమృద్ధంగా, పూర్వౌన్నత్యాన్ని అందుకోవాలని, ఆదర్శవంతమైన రాజ్యంకావాలని ఆకాంక్షిస్తున్నాము.

---

# సుప్రభాతమ్

**ఆచార్య రాయప్రోలు సుబ్బారావు**

★ ★ ★

రాష్ట్రమంగళ సూత్రధారణ
రాగములు చెలరేగువేళను
మామక శ్రీ తెనుగుమాతకు
మహిత జనగణ భణితగీతకు
మంగళమ్ - జయమంగళమ్.

2

భారతాంతర రాష్ట్రభగినీ
పాలితల తిలకాయమానకు
యుగయుగాంతర చరితసరసీ
సుగమశుభ్ర మరాళయానకు
మంగళమ్ - జయమంగళమ్.

3

స్వాదు సదమల సుజలవేలకు
సకల సస్యక్షేత్రమాలకు
విశ్వశోభన కామసీమకు
విహితకవి కలకంఠధామకు
మంగళమ్ - జయమంగళమ్.

౪

రాష్ట్రదీపము దిగ్దిగంతర
రంగముల రంజించి కోభిల
యావదాంధ్ర స్నేహధారల
నమృతకలయై వెలయుత
మంగళమ్ - జయమంగళమ్.


## అలైడ్ బైండర్స్

శిఖరంవారివీధి - నెల్లూరు

అన్నిరకాల పుస్తకాలు, అకౌంటు బుక్కులు, నూ్యసునోట్సులు అందంగా చౌకగా బైండుచేసి యివ్వబడును. కళా నైపుణ్యానికి, కట్టడానికి మా ప్రత్యేకత చూడండి. యింకను పెండ్లిపత్రికలు, లేబల్లు, లెట్టరు వగైరా అచ్చులు వేయబడును.

## ఆంధ్రావనిలో

ఆరోగ్యానికి - హాయికి - ఆలయము

ఎక్కడ?

మీరు తినకున్నా - వినకున్నా
తిన్నవారిని - కన్నవారిని అడిగి తెలిసికోండి

## నేషనల్ లాడ్జి

లాడ్జింగ్ & బోర్డింగ్

నెల్లూరు

ఆంధ్రరాష్ట్రావతరణ శుభసమయంలో
ఆంధ్ర ప్రజానీకానికి మా శుభాకాంక్షలు

మాసీహారిస్ ట్రాక్టర్లు

ఆయిల్ ఇంజన్లు, పంపుసెట్లు, ఎలక్ట్రిక్ మోటార్లు, ఊక కుట్టుమిషన్లు,
మొదలగు యంత్రపరికరములకు ఎరువులు, వేరుసెనగపిండి,
తదితర వ్యవసాయ పరికరములకు,
నెల్లూరు, కడప మండలములకు విక్రేతలు

## శ్రీ లలితా ఏజన్సీస్

నెల్లూరు

మీకు వలయు యంత్రములకు, సలహా సహాయములకు
మాతో సంప్రదించండి.

# ఆంధ్రభాషాతరంగాలు

అక్టోబరు 1 వ తేది ఆంధ్రజాతికి విజయోత్సవ దినం. గత 40 సంవత్సరాలుగా ఆంధ్రజాతి చేసిన తపస్సు, మహానాయకులు చేసిన త్యాగం, అమరజీవి పొట్టి శ్రీరాములు ఆత్మార్పణతో సాధించిన మహా కృషి ఫలోన్ముఖమైన దినం యిది! ఇందులో యాదృచ్ఛికాంశాలు గాని, ద్వేషాలకు గాని తావులేదు. మూడు కోట్ల ప్రజలుగల ఆంధ్రజాతి సర్వతోముఖంగా అభ్యున్నతి పొందడానికి అభిలషించిన మహాకార్యం. ఆనాటినుండి భాషావలంబితంగా రాష్ట్రాల పునర్నిర్మాణానికి పట్టు ప్రారంభమౌతున్నాయి. ఇది పరిపాలనా సౌలభ్యానికి గాని, జాతివికాసానికి గాని, స్వయం అభ్యున్నతికి గాని అతి అవసరం. బ్రిటిష్ వారి పాలనాగమనంతో తమిళరాష్ట్ర కేంద్ర పట్టణాలు - కాలికట్ మొదలు మద్రాసువరకు - అభివృద్ధి కావడం; తమిళనాడులో రైల్వే ప్రయాణ సౌకర్యాలు అల్లిబిల్లిగా అల్లుకొని పోవడం; విద్యా సంస్థలు, సాంకేతిక కళాశాలలు మున్నగు అన్ని విధములైన సౌకర్యములు తమిళనాడులో ఏర్పడడం, దానితో సర్వతోముఖంగా తమిళనాడు అభివృద్ధి కాగా, రాజకీయంగా [illegible], పై సౌకర్యాలేమీ లేక ఆంధ్రదేశం వెనుకబడిపోవడం తటస్థించింది. ఇదే ప్రత్యేకాంధ్రరాష్ట్ర కోర్కెకు ముఖ్య పునాది. ఇందులో ఈర్ష్యాద్వేషాలు గాని, స్వార్థ పిపాసాచేష్టలు గాని లేవు.

ఉభయదేశాలలో మాయమైంటే ఆంధ్రులు, తమిళులు తింటిందలకూర్యయంగా కలిసిమెలిసి, విడదీయుటకు వీలులేనివిధంగా చరిత్ర కన్పిస్తుంది. ఆంధ్రదేశంలో కోనసీమ ద్రావిడులు, ఆరామద్రావిడులు, తుమ్మగుంట ద్రావిడులు, పుదూరుద్రావిడులు... వీరంతా ఆంధ్రులలో ఐక్యమైపోయి నిత్యజీవితంలో కలసిపోయి వున్నారు. ఈనాడు తెలుగువాఙ్మయంలో సుప్రసిద్ధ పండితులు, కవులు చూచుకుంటే వావిళ్లవారు, చదలవాడవారు, వేదంవారు వీరంతా పుదూరుద్రావిడులే. అల్లాడికృష్ణస్వామి, ఆచార్య మామిడిపూడి వెంకటరంగయ్య మున్నగువారుకూడా పుదూరువారే. అట్లే తమిళదేశంలో మున్న ప్రధానమంత్రిత్వం చేసిన కుమారస్వామి రాజా మొదలు, తంజావూరును పరిపాలించిన రఘునాథనాయకులు మొదలు అందరూ తెలుగునాయకులే! తమిళనాడులో వుండే ప్రతి రెడ్డి కుటుంబము, ప్రతి నాయుడు కుటుంబము తెలుగుజాతికి సంబంధించినదే! ప్రతి ముఖ్యపట్టణంలో వ్యాపారం చేసే వైశ్యులలో చాలమంది మాతృభాషాగోత్రానికి సంబంధించినవారుగనే తెలుపబడుతున్నారు. తంజావూరులో ప్రఖ్యాతిపొందిన చిత్రకళలన్నీ తెలుగు రాజులు పోషించినవే. యీనాడు తంజావూరులోని అద్వితీయమైన తెలుగు గ్రంథాలయము నాయకమణిగా విరాజిల్లుచున్నది. 'సంగీత జగత్ జాతిని పాటకులను దిద్దితీర్చిన' త్యాగరాజస్వామి ఈనాడు తమిళయ్యరులలో అనన్యంగా పూజింపబడుచున్న దృశ్యం మరువరానిది. కావున ఆంధ్రులు, తమిళులు ప్రత్యేకంగా చీలినా వారులలోని విడగొట్టరాని సంఘటనలు అట్టే నిల్పుచుండిన యీ ఇరువుర అన్యోన్య మైత్రీభావాలు పెంపొందించునే గాని విడగొట్టజాలవు.

※

ఇప్పటివరకు రాజకీయంగా నాయకత్వములో అనేక దెబ్బలాటలు, చీలికలు, ద్వేషాలు పెరిగి నానాభిన్నాభిన్నమై అగచాట్లపాలైనాం. ఈ అవకాశం చూచుకొని కమ్యూనిస్టులు ఆంధ్రలో బలపడ్డారు. వీరి నాయకత్వానికి అవకాశం లేకుండాపోవడానికి తగిన సన్నివేశం లభించకపోవడంకూడా ఒక ముఖ్య కారణం.





ఆంధ్రరాష్ట్ర అవతరణ మహోత్సవానందంలో
మా అభినందనములుగూడ
అందుకొనండి.


గత చరిత్రవల్ల చీలిపోయిన పక్షాలు, చీలగొట్టబడ్డ పక్షము ఆత్మశోధన చేసుకొనే అవకాశం లభించింది. ఉదాహరణకు ప్రకాశము, రంగా కాంగ్రెసు పక్షము ఏకంగాక తప్పదనే అభిప్రాయం సర్వత్రా, ఆబాలగోపాలం ఏకముఖంగా ఏర్పడ్డది. అదే యీనాటి ముగ్గురు కలయికకు కారణం. ఎల్లరూ గతాన్ని మరచిపోయి, భావి ఆంధ్రరాష్ట్రాన్ని అభ్యుదయపరచే మార్గాన్ని చూచి కృషి చేయవలసి వుంటుంది. ఏమి పొరపాట్లు జరిగినా రాష్ట్రం దెబ్బతినగలదు. దీనితో ఆంధ్రజాతి గౌరవం పదిమందిలో సన్నగిలగలదు. ప్రత్యేక రాష్ట్రాన్ని వ్యతిరేకిస్తున్న ఆక్షేపణలకు మరింత కారణం కాగలదు. ఇందులో వ్యక్తుల ప్రతిష్ఠలు గాని, మాటపట్టింపులు గాని విస్మరించి హృదయాలు కలుపుకొని ఏకముఖంగా నడువవలసియున్నది. ఇది వ్యక్తిద్వేషాలకు, ఈర్ష్యలకు రంగంగాదు. సమష్టి ప్రజల క్షేమవ్యవస్థాపనే ముఖ్యమై పోవలెను. ఆంధ్ర యువజనాన్నంతా సమీకరించి అభ్యుదయ కృషికి పూనుకొనవలెను. యీ మూడు పక్షాలలో ఎవరైనా తప్పటడుగువేస్తే, తప్పుచేస్తే కాలం ఒప్పుకోదు.

※

తాత్కాలిక రాజధాని సమస్యను సామాన్య ప్రజానీకం మరచిపోవలెను. అది నాయకులకు వదిలిపెట్టండి. అది వారు చూచుకుంటారు. ఏ స్థలాన్ని రాజధానిగా నిర్ణయిస్తే, అది మహానగరమైపోతుంది.

కవితకు పెళ్ళిపందిర్లు కప్పించింది. బళ్లారి జిల్లాలో చేరిన విద్యానగర రాజవీధిలో గాని, బెజవాడలో గాదు. కృష్ణదేవరాయల కాలంలో విజయనగర సామ్రాజ్యం విస్తరిల్లిన దినాలలో, అది ఒక మూలనుండే ప్రదేశమనే ప్రసక్తే రాలేదు. 'ఆంధ్ర సామ్రాజ్య దిగ్విజయ స్తంభ' మెత్తించింది పొట్నూరిలో గాని విజయవాడలో కాదుగదా! రాజరాజ నరేంద్రుడు ఆంధ్రరాజ్యాన్ని పాలించింది రాజమండ్రి నుండిగాని, బెజవాడనుండి కాదుగదా! కావున ప్రదేశంలో ఏమీలేదు. అది సామాన్య జనం కంటే, రాజకీయ నాయకులు, దేశకాల ప్రాంతాలననుసరించి ఏది సముచితమో వారు నిర్ణయిస్తారు. ఆ జోలి వదలి, ఎల్లరూ ఆంధ్రరాష్ట్రం, ఆంధ్ర పరిపాలనా చక్కగా జరగడానికి యీ మూడు రాజకీయపక్షాలకు హృదయపూర్వక సహకారమివ్వండి!

※

ఈనాడు మనం నిర్ణయించుకొన్న ఆంధ్ర ఏకైక నాయకుడు ప్రకాశంపంతులు. అది తిరుగులేనిమాట. ఆ కమన సర్వమాధురి ఆయన అడుగుజాడలలో నడచి, ఆయన శకమున్నంతలో వెలిగి, తొలకక విమర్శచేయక మనముందరి గమ్యస్థానాన్ని చేరుకోవలెను.

త్రిమూర్త్యాత్మకం వందే
ఆంధ్రదేవీ నమోస్తుతే

---


## నెల్లూరు జిల్లా
# కో-ఆపరేటివ్ హోల్‌సేల్ స్టోర్సు లిమిటెడ్

స్థాపితము—1943

ఆఫీసు:- స్టోన్‌హౌస్‌పేట — వర్కుషాపు:- ఎ. సి. సుబ్బారెడ్డిరోడ్,
టెలిగ్రాం:- "NELSTORES" నెల్లూరు టెలిఫోన్ 73.




డేవిడ్‌బ్రౌన్—జాన్‌డీర్ ట్రాక్టర్లు—క్రూడ్ ఆయిల్ ఇంజనులు—పంపింగ్‌సెట్లు, అత్యుపయోగకరమైనవి — సరసమైనధరలకు విక్రయించబడును.

బర్మాషెల్‌కంపెనీ H. S. D. ఆయిల్ సప్లయి పంపు వున్నది.

వర్కుషాపులో—పెద్దులకు ట్రిస్సులు, గేట్లు తయారుచేయబడును. మోటారు కార్లు, లారీలు – బస్సులు – ట్రాక్టర్లు– ఇంజన్లు మొదలగునవి నవీన పద్ధతిలో రిపేర్లు, సర్వీసింగ్.

ప్రాథమిక సహకార సంస్థలకు — వినియోగదార్లకు :–
ఆహారధాన్యాలు – కాఫీగింజలు – చక్కెర – ఫలసరకులు – బట్టలు – ఇనుము – ఉక్కు– వ్యవసాయ పరికరములు – రసాయనపు ఎరువులు
హోలుగాను — చిల్లరగాను — సరఫరా చేయబడును

నెల్లూరుటవునులో—స్టోర్సు సభ్యులకు—ఫిక్సిడ్ డిపాజిట్ పద్ధతిన—ఇండెంటులద్వారా ఫలసరకులు (Provisions) సప్లయి చేయబడును

వివరములకు పై చిరునామాప్రకారం ఆఫీసులో - వర్కుషాపులోను తెలిసికొనవచ్చును

ఆర్. సుబ్బరామిరెడ్డి, కార్యదర్శి.
ఎ. సి. సుబ్బారెడ్డి, ప్రెసిడెంటు.

# నలభైసంవత్సరాల ఆంధ్రరాష్ట్ర పోరాట చరిత్ర

ఆంధ్రులకు ప్రత్యేక విశిష్టత, చరిత్ర, భూభాగం, ఉన్నతమైన భావమున్నది. కాకతీయుల కాలం దాటిన తర్వాత ఆంధ్రులకు విశిష్టత లోపించింది. బ్రిటిషు పరప్రభుత్వపు పాలనసర్వంలో ఆంధ్రులు మద్రాసీలైపోయారు. బ్రిటిషు ప్రభుత్వం తన యుద్ధవ్యూహ పరాక్రమంతో ప్రారంభించి స్వాధీనపరచుకున్న ప్రాంతాలను తన పాలనదృష్ట్యా, విజయపరంపరల దృష్ట్యా మద్రాసు, బొంబాయి, కలకత్తా, కోట కేంద్రముగాని పాలించింది. మద్రాసుకోట క్రింద ఆంధ్ర, అరవ, మలయాళ, కర్నాటక ప్రాంతాలుంచింది. మద్రాసురాజధాని గవర్నరు క్రింద వుండి. రాష్ట్రే మద్రాసురాజధాని లేక ప్రెసిడెన్సీలని, పాలించింది. అటులే కలకత్తా, బొంబాయిలున్నై.

బెంగాలు ప్రజల చైతన్యం బ్రిటిషు ప్రభుత్వాన్ని భయకంపితులను చేసింది. విభజించి పాలించాలని తలంచింది. తలచిన తలంపుగా ఎటి ప్రయత్నం లేకుండా విభాగాలుగా చేసింగా

శ్రీ

హావిలాల
గోపాలకృష్ణయ్య

పూర్వపు బెంగాలు-కలకత్తా రాష్ట్రాన్ని రెండుగా విభజించి ఇటు బీహారులో కొంత, అటు అస్సాంలో కొంత కలుపదలంచి 1905 లో బెంగాలు విభజన చేసింది.

బెంగాలుసింహం గర్జించింది. మహారాష్ట్రులు తమ తిలక్ నాయకులలో శ్రీ లోకమాన్యని నాయకత్వంక్రింద ఉద్రిక్తులౌగుతున్నారు. పంజాబు లజపతిరాయి అధ్యక్షతన ఆవేశ వివశులవుతున్నది. వంగ బెల్బరిని నిద్రలేపారు. బిపిన చంద్రపాల్ నాయకత్వాన సింహగర్జన చేసింది.

అప్పటికే రవీంద్రుని విశ్వభారతిలో వంగజాతి తనసాహిత్యగౌరవాధిక్యతలను గమనించింది. ఆ వేశముండియువకులకు అనుశీలన విగానం ప్రబోధింపసాగింది. వంగవిభజనను ప్రతిఘటింపదలంచింది. జాతికి వంగజాతికే కాదు యావద్భారతజాతికే అవమానంగా భావించింది. మహోద్యమంరాయింది.

ఇదే అదనులో అప్పటివిద్యార్థియైన ఆంధ్రజాతిలో శ్రీ చిలకమర్తి లింగంగారు పండితభావముండి పామరభావం వెలుగుతు రింపాయి సాంఘిక దురాచారాలను, స్త్రీ బానిసత్వాన్ని, అధికార దుర్మార్గాన్ని, ఛాందసభావాలను ఏకధాటిగా విద్యార్థిబృందపు అండతో ప్రతిఘటించి వహ్యాంధ్రుల పూజాదులు చేస్తున్నారు.

ఇందులతోడు వందేమాతరం కుంటే రాజ్యం ప్రజానీకాన్ని ఉద్రిక్తులాపింది. బెంగాలు విభజన దీన్ని ద్విగుణీకృతం చేసింది. చిలకమర్తి లింగంగారు పరువుచేసినపాలంలో రాజమహేంద్రవరంలో శ్రీ గాడిచర్ల హరి సర్వోత్తమరావు నిషాదంయిచ్చి 'స్వరాజ్' పత్రిక ద్వారా సింహగర్జన చేసి బ్రిటిషు ప్రభుత్వ నిర్బంధానికి ప్రథమంగా గురియైరి.

ఈ సంఘటనలన్నీ యావత్ లోకాన్ని కదిలించివేసినవి. ప్రజావాహినులు కదిలినై. ఆంధ్ర యువకులు గుంటూరులో యువజన సాహితీ సమితిలోని ముచ్చట్లలో ఒకభావంగల బెంగాలును విభజించ తలంచేనప్పుడు, ప్రత్యేక భాషగల ఆంధ్రులు మద్రాసు రాష్ట్రంలో వుండ నేల, స్వరాష్ట్రం ఎందుకు సాధించకూడదని

అనే చర్చ సాగించిరి. శ్రీ ఉన్నవ లక్ష్మీనారాయణ, చట్టి లక్ష్మీనరసింహశర్మ, శ్రీరం సుబ్బారావు, శివరామభొట్లు, కొండ్లనిక్త్రుల గురునాథం, చల్లా శేషగిరిరావుగారు ఆలోచించ సాగిరి. భారం బలము చేసింది గురునాథంగారు ఇంగ్లీషులో చల్లా శేషగిరిరావుగారు తెలుగు పత్రికలో వ్యాసాలు వ్రాశారు. చివరకు 'ఆంధ్ర' అనే ఇంగ్లీషు పక్ష పత్రిక ప్రారంభించి ప్రచారం చేయసాగారు.

అప్పటికే స్వదేశీ ఉద్యమంలో ఉత్సాహితులైన శ్రీ ముట్నూరి కృష్ణరావుగారు కృష్ణా పత్రికాల, శ్రీ కోపల్లి హనుమంతరావుగారు 'ఆంధ్రజాతీయ కళాశాల', శ్రీ కె. వి. లక్ష్మణరావుగారు విజ్ఞానచంద్రిక స్థాపించి నూతన ఉద్యమాలు ప్రారంభించారు. శ్రీ చిలుకూరి వీరభద్రరావుగారు 'ఆంధ్రుల చరిత్ర' అందజేశారు. ఆంధ్రుల వ్యక్తిత్వం అవసరం అని దృఢంబయింది.

1912 లో నిడుదవోలులో కృష్ణాజిల్లా మహాసభలో యువకులు 'ఆంధ్రరాష్ట్రం' కోరుదాం అని తీర్మానం తెచ్చారు. అధ్యక్షులు భయపడి అసందర్భం (అవుట్ ఆఫ్ ఆర్డర్) అని త్రోసివేశారు. దీంతో నవయువకులు తీవ్రాలోచన సాగించారు. పెద్దలకు కోపకారణం అయింది యువకులకు నూతనభావోదయంబయింది.

మరు సంవత్సరం ఆంధ్రమహాసభ బాపట్లలో 26-5-1913 న జరిగింది. శ్రీ దేశభక్త కొండా వెంకటప్పయ్యగారు స్వాగతంచెప్పారు. శ్రీ బి. యన్. శర్మగారు అధ్యక్షత వహించారు. అప్పటికి వివిధరూపాలలోవున్న ఆంధ్రోద్యమం ఒక నిర్మాణరూపందాల్చింది. అన్ని ఆలోచనలను కేంద్రీకరించింది. ఆంధ్ర జీవనంలో ఉన్నత సంచలనం, ఆలోచన, ఉత్సాహం కలిగించింది.


రాష్ట్రోద్యమ పితామహుడు దేశభక్త కొండా వెంకటప్పయ్య పంతులుగారు

అంటే రాష్ట్ర సంఘం ఏర్పడింది. ఆంధ్రోద్యమం భారత జాతీయ స్వాతంత్ర్య పోరాటంలో నిమగ్నమైపోయింది. ఆంధ్రోద్యమనాయకులు కార్యకర్తలు ఏకొందరోతప్ప అంతా ఆంధ్ర మహాసభగా చేరలేదుగాని, ఎవరికివారు స్వాతంత్ర్యోద్యమంలో మునిగారు.

రైతాంగం కదలింది. పెదనందిపాడు,


రాష్ట్రసాధనకు ఆత్మార్పణగావించిన మహాతపస్వి శ్రీ పొట్టి శ్రీరాములు

కాంగ్రెసునుండి ఒక సహాయంతో రాష్ట్ర కాంగ్రెసు సంఘమును 1917 లో సాధించింది. భారత స్వాతంత్ర్యం లేనిది స్వరాజ్యమూలేదు, స్వరాష్ట్రమూలేదు అని తలంచారు. స్వరాజ్య సాధనకు కాంగ్రెస్ద్వారా పోరాడటానికి నడుం బిగించారు. కాంగ్రెసులో రాష్ట్రం ఏర్పడింది.

చీరాల, పల్నాటి పుల్లరి నిరాకరణ భారతదేశాన్నే కాదు, ప్రపంచాన్నే ముగ్ధులనుచేసింది. మహోన్నత చరిత్ర పుటలలో నిలిచింది.

ఉద్యమం చల్లారింది. శాసనసభా కార్యక్రమంలోకి దిగింది. శాసనసభలో ఆంధ్ర

రాష్ట్రం కావలెనని తీర్మానం సాధించింది. సైమన్ కమీషన్ వచ్చింది. విచ్చుకత్తికే ఆంధ్రరాష్ట్రం ఇస్తామన్నారు. అందరు భారతదేశంలో భాగస్వాములుగా బహిష్కరించారు. అప్పుడు పట్టలేక ఉత్తరాంధ్రాన్ని ఒరిస్సాలో కలిపింది.

1930 లో ఉప్పుసత్యాగ్రహం వచ్చింది. రైతాంగం కదలింది. ఎనలేని త్యాగాలకు నిలచింది. అనేక యువకులను ఎరవాడ్డింది. గాంధి ఇర్విన్ ఒడంబడిక సాధించింది. గాంధీజీ రెండవ రౌండుటేబిల్ సమావేశానికి వెళ్లుతుంటే రౌండుటేబిల్ సమావేశంలో మా ఆంధ్రరాష్ట్రం విషయం ప్రస్తావించి సాధించండి అని కోరారు.

ఆ సభే విఫలమయింది. రణభేరీ మ్రోగింది. జంకూ గొంకూలేక ఆంధ్రప్రజానీకం నిలచింది. 1932 నుండి 34 వరకు ఉద్యమం నడిచింది. తీవ్రత తగ్గింది. నూతన సంస్కరణలపై దృష్టి సారించింది కాంగ్రెస్, ప్రజానీకం. ఈ వివాహాంలో యువకశక్తి బెంగాలు యువకులలో జైళ్లలో కలియుటంతో నవభావాలు, వర్గ రాజకీయాలు అంటరచుకొన్నారు.

రైతు సంఘాలు, చిన్నగు వర్గ సంఘాలు ప్రారంభమయ్యాయి. రైతాంగం నుండి 'మాకొద్దు జమీందారీ హెచ్చు' అని యువలోకం ముందుండి పోరుసాగించింది. నూతన రాజ్యాంగంవచ్చింది.

1935 అక్టు వచ్చింది. బ్రిటీషుకు అండగా వుండడానికి సింధు, ఒరిస్సా రాష్ట్రాలు నిర్మించుకుంది. తనకు దాసులుగారని ఆంధ్రులకు రాష్ట్రం ఎగవేసింది బ్రిటిషు ప్రభుత్వం. రాష్ట్రాలస్వాతంత్ర్యం అన్నారు. ఎన్నికలు సాగినవి. అన్ని శక్తులు కాంగ్రెసులోనే వున్నవి. బ్రిటిషుకు నడుం విరిగే జవాబుచెప్పినవి. కాంగ్రెస్ శాసనసభలలో మంత్రివర్గాలు స్వీకరించినవి. ఆంధ్రరాష్ట్రం కావలెనని శ్రీ దేశభక్త కొండా వెంకటప్పయ్యగారి తీర్మానం అంగీ

తరువాత 14 పేజీలో

# ఆంధ్రదేశంలో నీటివసరులు - వాటి వినియోగం

ద్వితీయ మహాసంగ్రామ ఫలితంగా భారత దేశానికి సంబంధించినంతవరకు మితిమీరిన ద్రవ్యోల్బణము, దేశంలోని ముడివస్తువులకు, ఆహారవస్తువులకు కరువు పరిస్థితులు ఏర్పడినవి. ఆహారవస్తువుల సంచయముకల్లనూ, చీకటి బజారు కారణంగానూ దేశంలో ఆహారధాన్యాలను అధికంగా ఉత్పత్తిచేయాలనే ఆతురత ప్రజలకూ, ప్రభుత్వానికీ కలిగింది. గవర్నమెంటు ఆదాయం ధనరూపకంగా రాష్ట్రాల్లోను, కేంద్రంలోనుకూడ కాయిదురెట్లకు మించి పెరిగినందువల్ల ఈ ఆదాయమును అభివృద్ధి ప్రణాళికలకు ఉపయోగపర్చకలయునవనే కాంక్ష ప్రభుత్వాధికారులకు కలిగింది. బ్రిటిష్ పాయాంలో తయారయిన యుద్ధానంతర అభివృద్ధి ప్రణాళికలన్నీ యీకాంక్షవల్ల ఏర్పడినవి. వ్యవసాయాభివృద్ధికోసం ఏర్పడిన ప్రణాళికలలో పంజాబులోని భాక్రా - నంగల్, బీహారు, బెంగాలులలోని దామోదర్ వాలీ, ఒరిస్సాలోని హీరాకుడ్ జలాశయాలు ముఖ్యమైనవి. ఈ మూటికీ మన మూడు 250 కోట్ల రూపాయలు ఖర్చుకావచ్చు. ఈ 250 కోట్ల రూపాయలు దేశ్య - ప్రజల కష్టార్జితం - ఈ విధంగా వినియోగపడేదీ దాని ఫలితాలువేమో, యేక ప్రజా సంక్షేమం ఎంతపెంచగలదో ప్రస్తుతం చెప్పడంకష్టం. తప్పక ఈజలాశయాలవల్ల ప్రజలకు లాభంకలుగుతుందని నమ్ముతున్నాం.

దక్షిణహిందూదేశంలోని మద్రాసు, తిరువాన్కూరు, మైసూరురాజ్యాలు ఎప్పుడూ ఆహారధాన్య కొరత రాజ్యాలే! కావలసినంత భూవసతి వున్నప్పటికీ కరవుకాటకాలు తప్పడంలేదు. ఈ కరవుకాటకాలను నిర్మూలించడంకోసం మద్రాసులోకూడ గొప్పగొప్ప జలాశయాలు నిర్మించి నీటివసరులు కల్పించాలనే కోరిక ప్రథమంగా ఏర్పడ్డ ప్రజాప్రభుత్వానికి కలిగింది. తక్షణికంగా రామపాదసాగర్, తుంగభద్రా రిజర్వాయర్ లకు ప్లానులు తయారైనాయి. 1948 లో మారిపోయిన కొత్తకాంగ్రెసు ప్రభుత్వం రామపాదసాగర్ను వదలి కృష్ణా - పెన్నారు ప్రాజెక్టును రూపొందించింది తుంగభద్రా పాత ప్లానులనుకూడ పరిశీలించ కార్యక్రమము ప్రారంభించింది. కృష్ణా - పెన్నారుయొక్క ఉపయోగంమీద తగాయిదాలు ఏర్పడి కేంద్ర ప్రభుత్వంవారు ఏర్పాటుచేసిన కమిటీ కృష్ణా - పెన్నారులో కొన్ని మార్పులు సూచించింది. ఆంధ్రదేశానికి జలాశయాల నిర్మాణానికి సంబంధించిన కార్యక్రమంలో తుంగభద్రా జలాశయ నిర్మాణంపూర్తియై ఉపయోగానికి వచ్చినప్పటికీ, జలాశయస్థలం మైసూరురాజ్యంలోకి పోయినందువల్ల కొన్ని చిక్కులు ఏర్పడ్డాయి. కృష్ణమీద ఏర్పడే జలాశయాల్లో నందికొండా? సిద్ధేశ్వరమా? అని మనం ఇంకా తగవులాడుతుంటున్నాం. ఈ తగవులాట ప్రతిరోజూ మితిమీరి ప్రాంతీయ భావాన్ని, జిల్లా భావాలనీ, స్థానిక అభిమానాలనీ పెంచుతోంది. ఆంధ్రరాష్ట్రం ఏర్పడనున్న ఈ తరుణంలో సమస్తఆంధ్రదృష్టితో ప్రతిసమస్యను చూడవలసియున్నప్పటికీ అత్యధిక జనహితకారి, వితర్క్యయసాధ్యము అయిన పథకం ఏదో ప్రస్తుత వివాదాలవల్ల రుజువుచేయడం వీలుకావటం. రాష్ట్రప్రభుత్వందగ్గర డబ్బువుండి కేంద్రసహాయాన్ని సంపాదించగలిగితే తుంగభద్రా జలాశయం కట్టినట్లే మరొక జలాశయాన్నికూడ కట్టుకోవచ్చు. తుంగభద్రవల్ల ఏర్పడిన లాభనష్టాలు పూర్తిగా పరిశీలించి చూసినట్లయితే మనం గుణపాఠాన్ని పూర్తిగా నేర్చుకోగలము. కొత్తజలాశయం గురించి చర్చలు చేయడం, నిష్పక్షపాతదృష్టితో పరిశీలించడం, సాంకేతిక నిపుణుల అభిప్రాయాలను తెలుసుకోవడం, ప్రజలలో వాటి మంచిచెడ్డలను గురించి ప్రబోధంచేయడం అత్యవసరం. చివరికి ప్రతిజలాశయంవల్లా ప్రయోజనంపొందేవారు, జలాశయ నిర్మాణానికి కావలసినడబ్బు యిచ్చేవారు ప్రజలేకదా! అందువల్ల అత్యధిక సంఖ్యాకులకు సహాయకారిగావుండే పథకమే జనవాక్యనిర్ణీతం. ఈసందర్భంలో మనభూమ్యకో తయారయి సిద్ధంగావున్న తుంగభద్ర రిజర్వాయరును గురించిన వివరాలను కొంచెం పరిశీలిద్దాము.

## తుంగభద్ర

మొత్తం తుంగభద్ర నదిలో 450 క. గో. ఘ. అ.ల నీరు వుంది. ఇందులో 380 క. గో. ఘ. అ. జలాశయం దగ్గరకు వచ్చేటప్పటికి చేరుకుంటుంది. ఈ జలాశయం భర్తికి 132 క. గో. ఘ. అ లు నీరుకావలసి వుంటుంది. ఈ భర్తికి పూర్వం 84 క. గో. ఘ. అ. లు మైసూరు తీసుకోవచ్చునని ఆయాప్రభుత్వాల

శ్రీ
మోటూరు
సత్యనారాయణ

మధ్య ఒప్పందంజరిగింది మిగిలిన 256 క. గో. ఘ. అ లు హైదరాబాదు, ఆంధ్రరాజ్యాలు పంచుకోవాలి. ఇందులో ఒకటంటు బొంబాయికూడా చెందుతుంది.

పూర్తిజలాశయం ఎత్తు ఎంతవుండాలని, నీరు వదలుకు ఎందరికేటినుంచి జూలై 30 తేదీవరకు వచ్చేనీటిని మాత్రమే జలాశయంలో నింపరాదనికూడా ఒప్పందం జరిగింది. హైదరాబాదు, ఆంధ్రరాజ్యాలు ఈ జలాశయం నీటిని ఉపయోగించుకొంటాయి.

ఈ పై లెక్కలనుబట్టిచూస్తే యింతవరకూ జరిగిన ఒప్పందాల ప్రకారం ఆంధ్రరాష్ట్రానికి జలాశయంలో నుండి ఇదివరకు ఉపయోగపడేదానికంటే 213 యూనిట్లు నీరు లభిస్తుందని తెలుస్తోంది. అంటే డాము దగ్గర లభించే 255 క. గో. ఘ. అ నీటిలో 133 క. గో. ఘ. అ. జలాశయం భర్తికి పోతే మిగతనీరు క్రిందకి ప్రవహించేది. కృష్ణసంగమం వరకుకూడా నీరు 70 యూనిట్లు అవుతుంది. డాములోనుంచి వచ్చి దిగువభాగంలో ప్రవహించేనీరు దానితో కలిసి 193 యూనిట్లు వొస్తుంది. ఈనీటిని యింత

● తరువాయి 12వ పేజీలో



రాష్ట్రావతరణ శుభసమయంలో మా హృదయపూర్వక

# అభివందనములు!

## ఆహారసమృద్ధియే ఆంధ్రరాష్ట్రగర్వకారణం!

## ఆకీర్తి నిలబెట్టాలంటే అధికోత్పత్తి గావించాలె

## అధికోత్పత్తికి మార్గం?

అత్యంతపుష్టికరమైన భాస్వరపుటెరువులే!

మీకు కావలసిన ఎముకలపొడిని సరసమైన
రేట్లకు సకాలంలో సప్లయి చేయగలము.

ఆంధ్ర పరిశ్రమలను ప్రోత్సహించడం ప్రతి ఆంధ్రునిధర్మం

## ఆంధ్రబోన్‌మీల్ ఫెర్టిలైజర్ కంపెనీ,

ఫ్యాక్టరీ: కొడవలూరు :: ఆఫీసు: నెల్లూరు

# ఆంధ్రరాష్ట్ర గవర్నరు; మంత్రులు; కర్నూలులో ప్రభుత్వ కార్యాలయాలు



గవర్నరు నివాసం 'రాజభవనం'



ఆంధ్ర సెక్రెటేరియట్‌గా నిర్ణయించబడ్డ పాత కలెక్టరాఫీసు



ఆంధ్ర శాసనసభా భవనం

## చారిత్రకంగా ప్రసిద్ధిచెంది, నేడు ఆంధ్ర రాష్ట్ర రాజధానియైన కర్నూలు పట్టణం

[illegible]

ఆంధ్రప్రభుత్వ అధికారముద్ర

[illegible]



ఆంధ్రరాష్ట్ర ప్రథమ గవర్నరు శ్రీ చందూలాల్ మాధవలాల్ త్రివేది

### ఆంధ్రమంత్రివర్గం

ఆంధ్ర మంత్రివర్గంలో ఎవరు సభ్యులైంది ఇంకా పేర్లు ప్రకటించబడలేదు.

ప్రకాశంగారు మాత్రం ముఖ్య మంత్రిగా వుంటారు. సంజీవరెడ్డి, విశ్వనాథం, సంజీవయ్యగారలు మాత్రం తప్పక మంత్రివర్గంలో వుండగలరు.

[illegible]



ప్రభుత్వోద్యోగులకుగా నిర్మించబడ్డ గుడారాలు

## నిర్ణయమైపోయిన ముగ్గురు మంత్రులు



శ్రీ నీలం సంజీవరెడ్డి



శ్రీ తెన్నేటి విశ్వనాథం



శ్రీ డి. సంజీవయ్య

[illegible]

# ప్రత్యేకరాష్ట్రానికి ఆంధ్రులు జరిపిన పోరాటం

( 7వ పేజి తరువాయి)

రింపబడింది. ఆంధ్రరాష్ట్రం కావాలనే వార్దా తీర్మాన రాయబారానికి కాంగ్రెస్ కార్యవర్గం స్వరాజ్యం తర్వాత స్వరాష్ట్రం లెమ్మన్నది.

రెండవ ప్రపంచయుద్ధం ముంచుకురానే వచ్చింది. యుద్ధవ్యతిరేకోద్యమాలలో ఆంధ్ర ప్రజానీకం ముందుండింది. అనేకులు జయిళ్ల పాలయ్యారు. యుద్ధం ప్రపంచవ్యాప్తమయింది. చైనా రష్యా చేరిపోయాయి. స్వరాజ్యం ఇస్తే, యుద్ధంలో అభివృద్ధివాదులంగా పోరాడుతాం అన్నది కాంగ్రెస్. ప్రభుత్వం చెవిని పెట్టింది.

అయితే 'క్విట్ ఇండియా' చెప్పింది బ్రిటీషు. ఆగస్టుఉద్యమం ఉధృతంఅయింది. కమ్యూనిస్టులు ప్రజాయుద్ధనినాదంతీసుకున్నారు. హైదరాబాదు ఆంధ్రరాజకీయాలలోకివచ్చింది. విశాలాంధ్రనినాదం తీసుకున్నారు. ఆంధ్రదేశం అటూఇటూ ఊగింది. యుద్ధం ఆగిపోయింది.

ఆగస్టు 15, 1947 ఇండియా విభజనఅయింది. ఇండియాకు స్వాతంత్ర్యం ప్రకటింపబడింది. స్వరాజ్యంతో స్వరాష్ట్రం కావాలన్నారు ఆంధ్రులు. రాజ్యాంగపరిషత్తు యోచిస్తుంది అన్నారు. రాజ్యాంగపరిషత్తు నూతన ముసాయిదాలో వస్తుంది అన్నారు. నూతన ముసాయిదాలో ముందుగానే రాష్ట్రం యేర్పడవలె నన్నారు. ఆంధ్రులు ఆశాపూరితులైనారు. 1948 మార్చిలో పండిత నెహ్రూ విశాఖ పట్నంవచ్చినప్పుడు ఆంధ్రకు క్షీణమూరాయి. వెర్రులెత్తారన్నారు. నిజంగానే నిరాశులై ఆంధ్రులు వెర్రులెత్తుతున్నారు.

అందుపైన చివరకు ధార్‌కమిటీవేశారు. హైదరాబాదువాటు ఇండియాపై తగసాధించ ప్రయత్నించినరోజులు. ధార్‌కమిటీ భాషా రాష్ట్రాలు వద్దంటూ, పరిపాలనారాష్ట్రాలు నిర్మించాలన్నది. అదృష్టా బొంబాయి, మద్రాసులు ప్రత్యేక రాష్ట్రాలుచేయాలన్నది. ఆంధ్రులు హతాశులైనారు. జయపూర్ కాంగ్రెసు వచ్చుచున్నది. డాక్టరు పట్టాభి అధ్యక్షుడు. ఆంధ్రులఆశలం గ్రహించారు. పట్టాభి, పటేల్, నెహ్రూల కార్యవర్గ కమిటీ వేశారు.

కాంగ్రెసు నివేదిక 1949 మే 4 న బయలుపడింది. ఆంధ్రులు మద్రాసువదలు కుంటేనే ఆంధ్రరాష్ట్రం యిస్తాం అన్నారు. మిగతవారికి అసలే భాషారాష్ట్రాలు ప్రస్తుతం లేవన్నారు. ఆంధ్రులు ఉగ్రులైనారు. మద్రాసు వదలుకుంటామన్నారు. ఆపై కాలు గాగాపోతినవి. 1950 జనవరి 26న రావలసిన రాష్ట్రం ఈ ఆశేకాలలో ఆహుతిఅయింది. ఆనాడు నిల్వనిధి 10 కోట్లు మద్రాసుకై 1 కోటి రావలసింది పోయింది.

నూతన రాజ్యాంగంప్రకారం ఎన్నికలు రానున్నవి. ఈలోగా ఆంధ్రరాష్ట్రం కోరారు. కలలుకూడలేదు. చివరకు శ్రీ గొల్లపూడి సీతారామశాస్త్రి (స్వామిసీతారాం) ఉపవాసం ప్రారంభించారు. 45 రోజులు నడిపారు. ఆంధ్రదేశం సముద్రంగా కదిలినట్లు కదిలింది. కాని వినోబాభావే ఆదేశం సమర్థించి ఉపవాసం విరమించారు స్వామిసీతారాం. ఉప్పెనవచ్చి వచ్చినట్లు ఆంధ్రోద్యమం నిర్జీవంఅయింది. ఎన్నికలు జరిగినవి. కాంగ్రెసు శాసనసభ సమావేశం అయింది.

ఈలోగా కృష్ణా - పెన్నారు ప్రాజెక్టు పేరుతో రాయలసీమవారికి పరూపి కృష్ణనీరు అరవసీమకు తరలించే దురాలోచనఆరంభించారు. ఆంధ్రకైతాంగం, ప్రజానీకం దీన్ని ప్రతిఘటించింది. ఖోస్లానివేదిక ప్రకటించమన్నది. అరవ పెత్తనందారులక్రింద తమకు క్షేమంలేదని ఎంత తీవ్రంలో బయటపడితే అంతమంచిదనే భావం ఆంధ్రప్రజానీకంఅంతటా వ్యాపించింది.

ఈ అదనులో కాంగ్రెసుల వైమనస్యాలు మన స్పర్ధలవల్ల నేమి, కేంద్రప్రభుత్వ ఉదాసీనం వల్ల నేమి రాష్ట్రంరాలేదని విసిగి శానవర్ణనాతీతమే మార్గమని శ్రీ పొట్టి శ్రీరాములుగారు ఉపవాసం ప్రారంభించారు. 54 రోజులు అనంతరం ఆహుతిఅయ్యారు. ఈ త్యాగ ఆత్మార్పణాన్ని ఆంధ్రప్రజానీకంచూచి ఆగలేకపోయింది. కాంగ్రెసులంతా తిరుగుతూ యున్నంటే విద్యార్థులు కార్యరంగంలోకిదూకితే వారినిచూచి ఆంధ్రప్రజానీకం కార్యాచరణలోకి దిగింది. ఆంధ్రదేశం రవాణా స్తంభం అయింది. కేంద్రం ఎంతో నాన్చిర్యంలోపడి చివరకు మద్రాసుమినహా ఆంధ్రరాష్ట్రం యిస్తాంఅన్నది. ఇంతకు పరిశోధనలకు ఖోస్లానివేదిక ప్రకటించింది.

జస్టిస్ వాంఛూను పంపింది. విచారించి నివేదికపంపాడు. అక్టోబరు 1 ఆంధ్రరాష్ట్ర అవతరణ మద్రాసు మినహా జరుగుతుందని, బళ్ళారిజిల్లాలోని కర్నాటకతాలూకాలు మైసూరులో కలుపుతామని, బళ్ళారితాలూకా విషయం తేల్చవలసుకుందని పండిత నెహ్రూ పార్లమెంటులో మార్చి 25 న ప్రకటించారు.

జస్టిస్ మిశ్రా బళ్ళారి విచారణచేశారు. జనవాక్యం తేకుండా ఎవరెటు పోతారో చెప్పలేమంటూ బళ్ళారిని మైసూరులో కలపమన్నాడు. వాంఛూ చెప్పినట్లు బళ్ళారితాలూకా గూర్చి ఆలోచించటానికి కలిసేపోతే కనీసం ఫిర్కాలవారి యోచించవలెనని మొర, రూపకగుడి, బళ్ళారిఫిర్కాలు ఆంధ్రులకు రావలెనని కోరాం. కొందరు బళ్ళారికి పడక కావాలనే బలహీనవాదంతో మనవాదం ఎగిరిపోయింది. బళ్ళారే ఆంధ్రనుండి పోయింది.

ఇన్ని పోరాటాల ఫలితంగా, ఇందరు మహానుభావుల త్యాగాల ఫలితంగా అక్టోబరు 1 న ఆంధ్రరాష్ట్రం అవతరించుచున్నది.

ఈ కోలాహలంలో ఆనందోత్సాహాలలో వుండే ఆంధ్రులకు గుణపాఠం హెచ్చరిక చేస్తుటోయున్నట్లు కవివిని ఊహించియొక్కని విధముగా కల్లోలగోతమి పొంగిపొరి ఆంధ్రజీవితాన్ని కల్లోలంచేసింది.

అనేకమంది కష్టార్జితంవల్ల సాధించే ఆంధ్రరాష్ట్రం, పలువురు మహాపురుషుల సామాన్యయోధుల పవిత్రరక్తతర్పణంతో స్వీకరించే ఆంధ్రరాష్ట్రంలో ప్రాజెక్టులు, పరిశ్రమలు, విద్యాలయాలు, నిర్మించుకొని గోదావరి గుణపాఠంతో మరి వరదలు రాని తీరున నదీవరాలను నిరోధించి, డాములు, ప్రాజెక్టులు నిర్మించుకొని ఆంధ్రరాష్ట్రాన్ని స్వయంపోషకం చేసుకొని ఆదర్శ రాష్ట్రంగా మన త్యాగాలతో మన నిరాడంబరంతో, పొదుపరితనంతో, కట్టుబాటుతో, స్వంత లాభం కొంత మానుకొని, కలిమితో అందరం కలసి ఐక్య కృషితో ఉత్తమభావప్రపూరితులమై ఆదర్శ రాష్ట్రం ఆంధ్రరాష్ట్రం అనిపించుకొని విశాలాంధ్ర సాధించి భారతజాతిలో ఆంధ్రజాతి వేలాది సంవత్సరాలనుండి గడించిన చరిత్రతోపాటు ఆధునిక చరిత్రలో సాధించిన విజయాలతో భవిష్య చరిత్రలో కూడా ఘన విజయాలనుసాధించి సామాన్య మానవుడు తనభావనలో, తన జీవితములో, తన పాలనలో ఆంధ్రుడుగా మసలిగి తెలుగు మాగిందనే ఆత్మ విశ్వాసంతో ఇతరులలో తలెత్తుకొని నేమా ఆంధ్రులమని చెక్కగోగలవిధంగా ముందుకు సాగుతాం. అందుకు అందరం కదులుదాం. జై ఆంధ్ర.

జారిన దేశగౌరవము
జక్కనదిద్ది, మహాంధ్ర మండలీ
భారము శ్లాఘనీయముగ
పాలనచేసి నమాన రాష్ట్రముల్
కూరిమినానవేయు తెలు
గుంబురమింగ యిసేమరయ్య దీ
కారతి నాంధ్రపుత్రులు! జ
గజ్జనసోదర్మమె దృష్టినిల్పుచున్.




గనోక్యూర్
అన్నిసెగలకు గంటలలోగుణము
ఈశ్వరంఫార్మసీ, రాజమండ్రి.

# ఆంధ్రలో నీటివసరులు

13.వ పేజి కొరవ

కొత్తగా నీటివసరులతో నందికొండ ప్రాజెక్టుక్రింద సాగుకువచ్చే భూమి వివరములు:—

| వివరములు | మెట్టసాగు (ఎకరాలు) | పల్లపుసాగు (ఎకరాలు) | మొత్తం (ఎకరాలు) |
|---|---|---|---|
| హైదరాబాదు సంస్థానము:— | | | |
| ఎడమవైపు కాలువ | 2,25,000 | 4,65,000 | 6,90,000 |
| ఆంధ్రరాజ్యం :— | | | |
| (ఎడమవైపు కాలువపై సాగు) కృష్ణాజిల్లా లోని నందిగామ తాలూకా | | | |
| కుడివైపు కాలువ | 80,000 | 1,25,000 | 2,05,000 |
| గుంటూరుజిల్లాలో:— | | | |
| పలనాడు తాలూకా | 1,43,320 | 71,660 | 2,14,980 |
| సత్తెనపల్లి ,, | 1,26,960 | 63,480 | 1,90,440 |
| గుంటూరు ,, | 1,600 | 800 | 2,400 |
| నర్సారావుపేట ,, | 1,38,240 | 69,120 | 2,07,360 |
| వినుకొండ ,, | 1,22,520 | 61,260 | 1,83,780 |
| ఒంగోలు ,, | 1,00,000 | 50,000 | 1,50,000 |
| గుంటూరుజిల్లా మొత్తం | 6,32,640 | 3,16,320 | 9,48,960 |
| కర్నూలుజిల్లా మార్కాపురంతాలూకాలో | 32,080 | 16,040 | 48,120 |
| నెల్లూరుజిల్లాలో:— | | | |
| కందుకూరు తాలూకా | 1,93,360 | 96,680 | 2,90,040 |
| కావలి ,, | 1,35,413 | 67,707 | 2,03,120 |
| ఆత్మకూరు ,, | 98,600 | 49,300 | 1,47,900 |
| కోవూరు ,, | 36,200 | 18,100 | 54,300 |
| ఉదయగిరి ,, | 98,320 | 49,160 | 1,47,480 |
| కనిగిరి ,, | 1,24,760 | 62,380 | 1,87,140 |
| పొదిలి ,, | 83,040 | 41,520 | 1,24,560 |
| దర్శి ,, | 1,16,360 | 58,180 | 1,74,540 |
| నెల్లూరుజిల్లా మొత్తం | 8,86,053 | 4,43,027 | 13,29,080 |
| ఆంధ్రరాజ్యానికి మొత్తం | 16,30,773 | 9,00,387 | 25,31,160 |
| లేక | 16,30,000 | 9,00,000 | 25,30,000 |
| మొత్తం ప్రాజెక్టుక్రింద | 18,55,000 | 13,65,000 | 32,20,000 |

పైన చెప్పిన అంకెలనుబట్టియూ, కారణాలనుబట్టియూ మనము మనజలాశయ నిర్మాణాలను గురించి తగిన పరిశీలనలు జరపకుండ, తొందరపడడం మంచిదికాదని తెలుస్తున్నది. జలాశయాల నిర్మాణంలో అతిముఖ్యమైన విషయం ఈ నిర్మాణాలకు పెట్టవలసిన పెట్టుబడి రాబడి ప్రకారంగా సాగుకువచ్చే ప్రతి ఎకరంమీద అయ్యేటటువంటి ఖర్చు.

మనదేశంలో ఉత్పత్తి అయే ద్రవ్యాన్ని బట్టి మనం ప్రతిసంవత్సరం ఎంత పెట్టుబడి ఈజలాశయాలమీద పెట్టగలమో దానినిబట్టి జలాశయాలను సంబంధించిన కార్యక్రమ పథకాలు తయారుచేయాలి. ఈ ప్రకారం మన సమగ్ర పథకంలోనున్న, తుంగభద్ర, సిద్ధేశ్వరం, నందికొండ, పులిచింతల, సోమేశ్వరం, వంశధార లను గురించిన ప్రణాళికలన్నింటినీ ఆర్థిక పరిస్థితుల ననుసరించి, ఫలాఫలాల ననుసరించి ప్రజల ప్రోత్సాహమునుసరించి తయారు చేసుకోవాలి. అప్పుడే ఆంధ్రదేశంలోని 12 జిల్లాలూ సస్యశ్యామలం కావడానికి, కరవు లేని, క్రమక్రమేణా ఫలితమిచ్చే ప్రణాళికలు తయారైన సస్యశ్యామలమైన ఆంధ్రలో కాని సర్వతో ముఖాభ్యుదయం చేకూరుతుంది.

—

# మన ఆర్థిక సమస్య

[ 5 వ పేజికొరవ ]

దేశంలో వచ్చినదానిలో 40 శాతము రాష్ట్రాలకు యివ్వవలసియున్నది. ఆ మొత్తమును జనాభా ప్రకారం మనరాష్ట్రమునకు పంపిణీ చేసెదరు. దానివలన మనకు కోటిరూపాయలు పైగా రాగలదు.

ఈవిధముగా పన్నుల హెచ్చింపు అంత సులభసాధ్యం కాదని తెలియుచున్నది.

## మద్యపాననిషేధము

ఆంధ్రజిల్లాలలో అధనముగా కల్లు, సారాయిమీద వచ్చిన ఆదాయము 5½ కోటి రూపాయలు మాత్రమే. దానిముందు సంవత్సరం నాలుగుకోట్లు వచ్చెను. దానికి ముందుసంవత్సరం 2½ కోట్లు మాత్రమే. కాన తొందరలో నాల్గు అయిదు కోట్లు రాగలదని అంచనా వేయుట భ్రమ కాగలదు. మొదటి రెండుసంవత్సరములు నాలుగు రెండుకోట్లు వచ్చునని నాతలంపు. కాని సాంఘికంగా, రాజకీయంగా ఎంత ప్రతికూలత కలదో ప్రభుత్వంవారు ఆలోచించవలసియుండును. ఆంధ్రరాష్ట్రము వచ్చీరాకముందే కల్లుపంట్లు [illegible] వ్యతిరేకపార్టీలు దీనిని మరల ఒక ప్రబలమైన సమస్యగా చేయువారే కాంగ్రెసుకు స్థిరమైన బుద్ధిలేదని భూలవాదనతో ఆయుధం పెట్టి, రద్దుచేయుటకు రాజ్యాంగపట్టము ఒప్పుకాని బహిరంగ మద్యపానము కొరకా ఆంధ్రరాష్ట్రము? అను పెను సమస్యలైన క్లిష్ట సమస్యలు పుట్టవచ్చు కాగలవు. మద్యపాననిషేధమును తొందరగా రద్దు చేయుట వుచితము కాదని నాతలంపు.

ఈమార్గములన్నిటిని సమన్వయించి లోటును ఏకో ఒకరకముగా పూడ్చుకోవలసిన అవసరం కలదని మరల నొక్కి చెప్పుచున్నాను.

తుంగభద్ర పూర్తిచేయుటకు కావలసిన ద్రవ్యము, మచ్‌ఖండ్ వగైరాలకు, జమీన్దార్ల నష్టపరిహారమునకు కావలసిన మొత్తములేవు. వాటికి కేంద్రప్రభుత్వంవారు అప్పు యివ్వగలరు. లేక కేంద్రప్రభుత్వంనుండి తీసుకోవచ్చును. తుంగభద్రవిద్యుచ్ఛక్తికి 8 కోట్లు కావలసియున్నది. హైలెవల్ ఛానల్‌కు 9 కోట్లు కావలెను. రాజధాని నిర్మాణమునకు దాదాపు పదికోట్లయినను కావలసియున్నది. దీనిపై ఢిల్లీప్రభుత్వం 2, 3 కోట్లకుమించి ఎక్కువ యివ్వలేకపోవచ్చు! మన స్కీములన్నీ, నందికొండ వగైరాలు పూర్తి అగుటకు యింకా పెద్దమొత్తములు కావలసియున్నవి. మొత్తంమీద వచ్చే దశాబ్దములో ఆర్థిక సమస్య క్లిష్టంగా వుండునేమో! ఏమైనను ధైర్యముగా ఎదుర్కొనవలసియుండును.

—


**యోగ రత్నాకరము**

ఆయురారోగ్యముల గోరువారందరు చదువదగినది పత్రము. ద్వితీయసంపుటములు రు 13 లు, ఖర్చులు ప్రత్యేకము.

డాక్టర్ ఏటూరు శ్రీనివాసాచార్యులు
కందుకూరివీధి — నెల్లూరు.



**రెడ్డి అండ్ కో**

(రిజిష్టర్డు)

H. O. గోపాలపురం [తూర్పు గోదావరిజిల్లా]

కుష్టు — బొల్లి
మఖరోగాది చికిత్సానిపుణులు
కేటలాగు వుచితము.

— విజ్ఞప్తి —

మహాశయులారా!

నెల్లూరు మరియు చుట్టుప్రక్కల జిల్లాల వారి సౌకర్యార్థం మా బ్రాంచి ఆఫీసు నెల్లూరుతుమ్మల్ వీధిలో పెట్టియున్నాము. మా కంపెనీ ఔషధములు కేటలాగులో నిర్ణయించియుండు ధరలకే మా నెల్లూరు బ్రాంచిలోగూడా తగు సలహాలతో మా ఔషధములే విక్రయించబడును. మావద్ద శిక్షణపొందిన తగు అనుభవశాలినే నెల్లూరు బ్రాంచి మేనేజరుగా నియమించియున్నాము. కాన మా ఔషధములు కావలసినవారు పైబ్రాంచిలో పుచ్చుకొనుట లాభకరము. వృథాశ్రమ, ఖర్చులు తగ్గును.



**జమీన్‌రైతు చందా**

| | |
|---|---|
| సంవత్సరచందా | రూ. 6–8–0 |
| అర్ధసంవత్సరచందా | 3–4–0 |
| విడిప్రతి | 0–2–0 |





శాస్త్రీయమైన భృంగామలక తైలం

కల్పాశ్రమము
నెల్లూరు



ప్రశస్తమైన ఆయుర్వేదౌషధములకు

చింతలూరువారి

వేంకటేశ్వర ఆయుర్వేద నిలయము

ట్రంకురోడ్డు — నెల్లూరు.



**ఫార్:**

జర్మనీలో తయారైన డీసెలు ట్రాక్టర్లు; సులువైన మెకానిజం, యంత్రభాగములు తక్కువ. వ్యవసాయమునకు సరకుల రవాణాలకును అత్యుత్తమమైనవి. ఫార్ ట్రాక్టరుగలవారికి యెద్దులు గాని, వేరే యింజనుగాని, లారీలుగాని అవుసరములేదు. ఫార్ ట్రాక్టర్లు అన్నిపనులకును ఉపయోగపడును. 25 హార్సు పవరు గలిగిన D-250 మోడలు ఫార్ ట్రాక్టరు పనిపాటులలో పన్నెండు జతల ఎద్దులకంటె మేటియగు ఉక్కుయెద్దు; మార్కెట్టులో గల యితర ట్రాక్టర్లన్నిటికంటె తక్కువ ఖర్చులో పనిచేస్తుంది; ఖరీదు రూ. 9550/- లు మాత్రమే.

ప్రతి ఫార్‌ట్రాక్టరుకు గ్యారంటీగలదు. స్పేరుపార్టులు ఎల్లప్పుడు లభించును మీకు సమీపమునగల ప్రతి ఫార్ డీలరువద్దను మరమ్మతు సౌకర్యములు గలవు. ఇతరవివరములకును, ఉచితసలహాలకును వ్రాయండి

యలమంచిలి తేజోమూర్తి,
డి ఆ కృష్ణహౌస్,
గుడివాడ :: కృష్ణాజిల్లా.

# సోమశిల ప్రాజెక్టు

(18 వ పేజీకొరవ)

చేస్తారు. యిందువల్ల పెన్నానదిపై నందికొండ స్కీములో చేసిన 4 కోట్లా 5 లక్షల రూపాయలు ఖర్చు ఎస్టిమేటు సోమశిలడ్యాము నిర్మాణంలో కలిపి వేయవచ్చు. అల్లా కొంత మొత్తం తగ్గిపోతుంది. పొరుగుల గాలువలు సోమశిలనుంచే తీయవచ్చు. ఈ విషయం సాధ్యాసాధ్యాలు కూలంకషంగానే ప్రభుత్వం గ్రహించవచ్చు.

అవిధంగా సాధ్యం కాదనుకొంటే, రైట్ రాయల్ రోడ్డు అంటే, పెన్నపై సీటున్నిటితో పాటు సోమశిలదగ్గర ప్రత్యేకంగా, నెల్లూరు జిల్లాదృష్ట్యా డ్యాము నిర్మించి. అందునుండి, మిగిలిపోయిన ప్రాంతాలకు నీరందించే కాలువతో మాకే చిత్తూరుజిల్లాకు కాలువలు త్రవ్వి నీరు సప్లయిచేయవచ్చు. దీనికంతా ఏపరిస్థితుల్లోనూ 14 కోట్ల రూపాయలకు మించదని యింజనీర్ల అభిప్రాయం. నందికొండ స్కీముక్రింద పెన్నపై పెట్టు 4 కోట్లు ప్రత్యేకించితే, 10 కోట్లే చాలు. కాని దీని వుపయోగం రెండవ కారు సంగతి అటుంచి, 10 లక్షల ఎకరాలకు మొదటికారుకు నీరందుతుంది. నందికొండపై 100 చిల్లరకోట్లు ఖర్చుపెట్టతన్న ప్రభుత్వానికి, దానిలో భాగంగా యిది చేర్చుకోవడం వుపయోగకరమే కాకుండా ఖర్చుకూడాతగ్గుతుంది. అయితే యింత ఖర్చా అని కొంతమంది విస్తుపోతే, అట్టివారికిసమాధానం ఒక్కటే. యింతవరకు కట్టిన ప్రాజెక్టుల్లో బహుశా యిది తక్కువ ఖర్చు, ఎక్కువ ఉపయోగకరమయినదని తెలుసుకోవలసివుంటుంది.

| కొన్ని ప్రాజెక్టు | ఖర్చు లక్షలు | ఆయకట్టు ఎకరాలు | ఎకరానికి ఖర్చు |
|---|---|---|---|
| నగిరేరు | 50,00,000 | 1900 | 4556 |
| మచ్కుండఆనకట్ట | 3,95,000 | 158 | 2500 |
| హైదరాబాదుతుంగ | 1,31,70,000 | 6000 | 1400 |
| తుంగభద్ర | 20,00,00,000 | 2,50,000 | 800 |

ఇవి మచ్చుకుమాత్రమే వుదహరించాను. యింత అధిక ఖర్చుతో కూడినవి యెన్నో వున్నాయి. అట్లాని వీటిని నిర్మించడం తప్పని అనలేము. ఎందుకంటే, ఆ ప్రాంతంలో అంత ఖర్చుచేయందే కాని, ఆ భూముల్లో పంట రావడం దుర్లభం. అందువల్ల ఆ ఖర్చును సమర్థించవలసివుంది. సోమశిలను వీటితో పోల్చితే, తుదకు 4 వ వంతు ఖర్చుకూడా కాదు. అందువల్ల ఖర్చుదృష్ట్యా, ఉపయోగందృష్ట్యా సోమశిల డ్యాము ప్రాముఖ్యత ఎట్టికో విదితం అవుతుంది. నందికొండతో కలిపి సోమశిలను నిర్మించడం ఖర్చును తగ్గించడం, ఉపయోగాన్ని హెచ్చించడం, భవిష్యత్తులో చేసిన పని చెడగొట్టదలచిన స్థితి తెచ్చుకోకుండా పోవడం, మొత్తం ఒకజిల్లా నీటి సమస్యను శాశ్వతంగా తెనుకకునెట్టడం? అవుతుంది. యిప్పుడీ సమస్యను సాధించలేకపోవడం అంటే ఇది అశ్రద్ధాన్యమై కూర్చుంటుందన్న విషయాన్ని జిల్లా ప్రజలే కాకుండా రాష్ట్ర ప్రజలు, ప్రభుత్వం గుర్తించి సోమశిల డ్యాము నిర్మాణంకొరకు సాగే ఆందోళనకొరకు అన్ని వర్గాలు, ప్రజలు, పార్టీలు సంపూర్ణంగా సహకారాన్ని యివ్వగలరని ఆశిస్తున్నాను.

షరా:—నెల్లూరుజిల్లా ప్రయోజనాలదృష్ట్యా మాత్రమే అయితే $4\frac{1}{2}$ కో. రూ. ఖర్చుతో సోమశిలపై డ్యాము నిర్మించవచ్చుని ఇంజనీర్ల అభిప్రాయం.


అర్థశతాబ్దిగా ఆంధ్రరాష్ట్రములో
అపారభాషాసేవకులు

## వేంకట్రామ అండ్‌కో.,

హెడ్డాఫీసు : విజయవాడ
బ్రాంచి : నెల్లూరు
ప్రొప్రయిటరు : ఈదర వేంకట్రావు

ఈ

నూతన ఆంధ్రరాష్ట్రావతరణ శుభసమయమున
తమ అభిమానులకు, వ్యాపారస్థులకు,
రచయితలకు, ఉపాధ్యాయులకు
తమ శుభాకాంక్షలను
అందజేయుచున్నారు


# ఆంధ్రరాష్ట్రమాత కర్ఘ్యపూజ

★★★ నటకావతంస' శ్రీ స్థానం ★★★

శ్రీమత్పోరిత రాణీ!
స్తోమత్సంస్కారదీర! సురుచిర వాణీ!
ప్రేమాణీ! శుభకల్యాణీ!
మామహనీయాంధ్రరాష్ట్ర మాతాంబనమో!

ఓహోహో ఆంధ్రరాష్ట్రమ!
ఓహో! మాత్యాగఫలమ! ఉదయించితివా!
జోహారు లందుకొవి, మా
మాహోత్సవ పూజలంది మనుపుముశుభముల్!

శ్రీకాకుళాంధ్ర రాజేశ్వర విష్ణు వ
 ర్ధనుని మహాశౌర్య రసముద్రావి,
వేంగిదేశాధీశు శృంగ కావ్య ప్రభు
 వుల పరాక్రమమున పూగియాడి,

చాళుక్య రాజరాజనరేంద్రుల సుభార
 తీదేవిపై మహోత్తేజమొంది,
కాకతీసామ్రాజ్య గర్వగీర్వాణిపై
 అందాంతరాలలో ఘనత కెక్కి,

కృష్ణరాయల కీర్తిపై కృపనువెలసి,
మన కవీంద్ర పల్లకిలందు మనసుమురిసి,
మనకయైపోయి, నేడు మామనవులరసి,
యవతరించిన యాంధ్రమాతార్ఘ్యమిదిగో.

దేశోద్ధారులు, విశ్వదాతలు మహా
 ధీశాలు రాదేశభ
క్తుల్, శౌర్య గుణాఢ్యులెందరో మహా
 త్ముల్ త్యాగముల్ జేసి, నీ
దేశౌన్నత్య విశిష్టతన్ నిలుపగా
 దివ్యాత్ములై పోయి ర
మ్మా! శాంతిన్ విడు నీదు పుత్రులకు ప్రే
 మైక్యాను సంధాయివై.

నిను సేవించెడి వాంఛతో తనకు దా
 నే పొంగి, యుప్పొంగి, పొ
ల్లిన గోదావరితల్లి పర్వులకు గూ
 రెజా మాదు సంపత్తు లె
ల్లను, ఆ సోదరి నాదరించి, మము ను
 ల్లాసింపగా జేసి, మా
ధన ధాన్యాంచిత సంపదలు మరల సం
 ధానించుమా అమ్మరో!

మన గోదావరి, తుంగభద్ర కవేరీ
 కృష్ణమ్మ పెన్నారు లం
గనలై నీ కభిషేకమివ్వ, సుమ శా
 ఖల్ గంధముల్ జల్లి, ప్ర
కృనవస్యాంబలు చామరాల్ విసుర, మే
 ఘాల్ ఛత్రముఁబట్ట, నీ
తనయార్చామదమొందు మాతెలుగుమా
 తా! మమ్ము దీవింపుమా.

జై జై మహాంధ్ర రాష్ట్రజననీ గోపీ!
 మురియుమా ముక్కోటి మ్రొక్కులంది;
వేదార్థ శాస్త్రార్థ విజ్ఞాన మూర్తనీ!
 బోవుమా మామన! పూజలొంది;
సంగీత నాట్య చిత్రాంగ!కవిజ్యోతి!
 రగులుమా ఆత్మ హారతులనొంది;
రామరాజ్య సమాన రమణీయ దారుణీ!
 కృపజూడుమా దావ ధూపమొంది;

దేశభక్త, దేశోద్ధారాదేశ విశ్వ
దాతల మహాద్భుతాదర్శ ధర్మమొంది,
పొట్టి శ్రీరాము నాత్మపై పొందినట్టి
ఆంధ్రమాతరో నీకిదే అర్ఘ్యపూజ.


## యిల్లు, ఖాళీస్థలము - బాడుగకు

(1) నెల్లూరు చిన్నబజారులో (మెయిన్ రోడ్డులో) కుళాయి, విద్యుచ్ఛక్తి, దీపములు కలిగియున్న నెం 347 కు డాబాయిల్లు బాడుగకు యివ్వబడును, వ్యాపారమునకు ఆఫీసుకు కూడా అనువుగాయున్నది.

(2) నెల్లూరు ట్రంకురోడ్డు, రైల్వేస్టేషన్ రోడ్డు కూడలిలో షుమారు 30 అంకణముల ఖాళీస్థలం బాడుగకు యివ్వబడును.

—: వివరములకు :—
మహమ్మద్‌ఖాన్ & సన్సు, జనరల్‌మర్చంట్సు
348 చిన్నబజారు, నెల్లూరు.



## ప్రీమియర్ చిట్ కార్పొరేషన్ లిమిటెడ్ - మద్రాసు

* * *

నెల్లూరు అర్తితోట అగ్రహారంలోని ప్రీమియర్‌బ్యాంకి ఆఫ్ ఇండియా ఆవరణంలో వుండు, ప్రీమియర్ చిట్ కార్పొరేషన్ లిమిటెడ్ (మద్రాసు) నెల్లూరుశాఖ తరపున రు 2000: రు 1000, రు 500, రు 250 చిటీలు ప్రారంభించబడినవి.

(బోర్డు అనుమతిని)
డా. యస్. రఘునాథసింగ్
డైరెక్టరు



అందమంతా యిందులోనే ఇమిడివున్నది
ఎవరమ్మా తయారు చేసింది?



గుండాల వెంకటసుబ్బారెడ్డి & సన్సు
బంగారు వెండి నగల వర్తకులు
చిన్నబజారు :: నెల్లూరు

# రాష్ట్రాల విభజన దేశ సమైక్యతకు భంగకరం కాగూడదు

## ఆంధ్రరాష్ట్రావతరణ సందర్భంలో ప్రధాని నెహ్రూ సందేశం

"దీర్ఘ నిరీక్షణ, అధిక తర్కము అనంతరం కట్టకడపట ఆంధ్రరాష్ట్రం అవతరించింది. ప్రస్తుతం ఆ వాదాన్ని మరుస్తాం. భారతదేశంలోని రాష్ట్రములనే కుటుంబంలో ఈ నూతన సభ్యురాలికి మన శుభాశిస్సుల నందజేద్దాం. అంతేకాదు. ఈ నూతన రాష్ట్రం అభివృద్ధి నొందుటకు మన శక్తి కొలదీ సాయపడుదాం.

"ఈ కట్టకడపటి దశలో, మద్రాసురాష్ట్ర విభజన గురించి, తమిళుల, తెలుగువారిమధ్య సుహృద్భావం లోపించడం దురదృష్టకరం. ఏ విభజనకూడా సాహకరమైనట్టిదేగాక మానసికమైన ఒక వ్యాకులత్వముకూడా. అదికలిగించు వ్యసనమును నేనుచక్కగాగ్రహించగలను. కాని ఒకసారి నిర్ణయం చేసిన తర్వాత సుహృద్భావంతో దానిని స్వీకరించవలెను. గతంలో అనేకసంవత్సరాలుగా ఆంధ్రులు ప్రత్యేక రాష్ట్రం వాంఛించిరి. వారికోరిక సమ్మతించబడింది. కాని మార్గములో అనేక చిక్కులేర్పడి, దానిని సాధించుటలో ఆలస్యమేర్పడినది. ఇప్పుడెటూ అవతరిస్తున్నది. గాన మన సుహృద్భావమునకెంతయు తగియున్నది.

"సమైక్య భారతావని భావన, నిజస్థితుల నిర్మాణంలో పుత్పన్నమయ్యే రాష్ట్రీయ వాదాన్నిగాని మరి దేనినిగాని నేను అభిమానించేవాణ్ణి గాను. దానిని ఒక నిర్జీవమ రూపంగాగాని లేక అత్యధిక కేంద్రీకరణగాగాని అపార్థం చేసికోగూడదు. రాష్ట్రీయస్వాతంత్ర్యములోగాని, సాధ్యమైనంత ఎక్కువ వికేంద్రీకరణంలో నాకెక్కువ విశ్వాసం గలదు. కాని అట్టి అత్యవసరమైన ఐక్యభావం, కొంత కేంద్రీ

—కొరవ ఆఖరుకాలంలో





# నూతన రాష్ట్రంలో ప్రజలు సుఖసౌభాగ్యాలు పొందాలె!

## ప్రెసిడెంటు శ్రీ ప్రసాద్ సందేశం

భారత రిపబ్లిక్ అధ్యక్షుడు డాక్టర్ రాజేంద్రప్రసాద్ పంపిన సందేశంలో, నూతనంగా ఆవిర్భవిస్తున్న ఆంధ్రరాష్ట్రం, తనకాళ్లమీద తానునిలబడి, ప్రజలకు సుఖోన్నతులు కలుగ చేయాలని ఆకాంక్షించారు. దేనియందైతే ఆంధ్రదేశం, ప్రజలు అతి ప్రధానమైన, ప్రాముఖ్యమైన భాగంగావున్నారో అట్టిదేశం యొక్క, జాతియొక్క బహుళ క్షేమానికి ఏ విధంగానూ విరుద్ధం గాని రీతిగా నడచుకోవలసివుందని గూడా వారు హెచ్చరించారు.

మొదటికాలం కొరవ

కరణ విధానం లేనిదే నేడు అభివృద్ధిసాధ్యం కాదనేది మనం జ్ఞప్తి యందుంచుకోవలెను. వివిధభాగాలను గురించే ఎక్కువగాను, దేశం మొత్తంగూర్చితక్కువగా మనం ఆలోచించితే, రాజకీయంగా బలహీన పడుటేగాక ఆర్థికాభివృద్ధికై ప్లాను వేయడం కష్టసాధ్యం. నేడు మన ముఖ్యకర్తవ్యాలలో భారతదేశ భావోద్రేకపూరిత విలీనీకరణ ఒకటియైవుంది

"కొత్తరాష్ట్రం ఏర్పాటు, భారతదేశ ప్రస్తుత స్వరూపపు నిర్మాణం మనస్సుల, హృదయాల విలీనీకరణగమనాన్ని ఏవిధంగాను బలహీనపరచదని నేనాశించుచున్నాను.

"అనేకవిధాల దీర్ఘ చరిత్ర, వైభవముగల్గియున్న పరిశుద్ధ మద్రాసుకు ఈ సమయంలో నా శుభాశిస్సులం నందజేయుచున్నాను."

—జవహర్ లాల్ నెహ్రూ

ఆంధ్రవనితల అలంకారము
ఆంధ్రమాతకు అహంకారము




రాయవరపు శంకరయ్య & సన్సు
ట్రంకురోడ్డు — నెల్లూరు

Edited, Printed and Published by N. Sree Ramamurthy, at the Zamin Ryot Power Press, 170, Thipparajuvari St., Nellore.